జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
ఆదివారం 19, జనవరి 2025 పేజీలు 10



## సమ్మక్క సారలమ్మ మిర్చి ప్రాసెసింగ్ యూనిట్‌ను
# సందర్శించిన జిల్లా కలెక్టర్



7లో..

# అగ్నిగుండాల్లో భారీగా భక్తజనం



స్వామివారి గ్రామ పర్యటనతో ముగిసిన కొత్తకొండ జాతర బ్రహ్మోత్సవాలు..

భీమదేవరపల్లి, జనవరి18, ప్రజా జ్యోతి
కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అగ్నిగుండాల్లో భారీగా భక్తజనం పాల్గొని విజయవంతం చేశారు. శనివారం ఉదయం అగ్గిగుండాముల పర్యవేక్షకుడు బంగిమటం పరమేశ్వరయ్య నేతృత్వంలో అగ్నిగుండాలు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా పరమేశ్వరయ్య మాట్లాడుతూ అగ్నిగుండాల్లో భారీగా భక్తజనం శివుని జటాజూరం నుండి వీరభద్రుని ఆవిర్భావం, దక్షయజ్ఞానికి ప్రతిరూపం అగ్నిగుండం. ఇందులో భాగంగా అష్టభైరవారాధన ప్రధానము. వీరభద్రస్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైనది.

8 లో..

## క్రీడలకు పెద్దపీట వేస్తున్న
# రాష్ట్ర ముఖ్యమంత్రి

- నగర మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి క్రికెట్ పోటీలను ప్రారంభించిన మేయర్....
- బల్దియాకు చెందిన వివిధ విభాగాల జట్ల మధ్య ఉత్కంఠ గా కొనసాగుతున్న క్రికెట్ పోటీలు...



**వరంగల్ సిటీ, జనవరి 18(ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ఆధ్వర్యంలో 2వ డివిజన్ లోగల రెడ్డి పురం లోని టీవీ ఎస్ఎస్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియాకు చెందిన ఉద్యోగులు, సిబ్బందికి నిర్వహించిన క్రికెట్ పోటీలను కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ ప్రారంభించారు.

2లో..

# క్రీడలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి





**– నగర మేయర్ గుండు సుధారాణి**

**– కమిషనర్ తో కలిసి క్రికెట్ పోటీలను ప్రారంభించిన మేయర్....**

**– బల్దియాకు చెందిన వివిధ విభాగాల జట్ల మధ్య ఉత్కంఠ గా కొనసాగుతున్న క్రికెట్ పోటీలు...**

**వరంగల్ సిటీ, జనవరి 18(ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ఆధ్వర్యంలో 2వ డివిజన్ లోగల రెడ్డి పురం లోని టీవీ ఎస్ఎస్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియాకు చెందిన ఉద్యోగులు, సిబ్బందికి నిర్వహించిన క్రికెట్ పోటీలను కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రం నుండి ఒలంపిక్స్ క్రీడల్లో దేశం తరఫున ప్రాతినిధ్యం వహించేలా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా క్రీడా పాలసినీ రూపొందించడానికి, ఇతర దేశాల్లో అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేయడానికి ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారనీ అన్నారు. బల్దియా తరపున వివిధ క్రీడాంశాల్లో ఈ నెల 18 నుండి 24 వరకు పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని, క్రికెట్, చేస్, బ్యాడ్మింటన్ తో పాటు ఇతర ఇండోర్ పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నెల 22వ తేదీన కార్పొరేటర్ లకు, ఈ నెల 25న మీడియా ప్రతినిధులు, కాంట్రాక్టర్లకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మహిళా కార్పొరేటర్ లకు ఇండోర్ గేమ్స్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడిని జయించవచ్చునని ఈ సందర్భంగా మేయర్ అన్నారు. జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ మాట్లాడుతూ మేయర్ ఆదేశం మేరకు వివిధ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహిస్తున్నామని ఔట్ డోర్ గేమ్స్ తో పాటు ఇండోర్ గేమ్స్ ను నిర్వహిస్తున్నమని బల్దియా ఉద్యోగులు సిబ్బందితో పాటు కార్పొరేటర్లు కూడా ఇందులో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కమిషనర్ అన్నారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ లు బ్యాటింగ్ బౌలింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. తొలి మ్యాచ్ లో శానిటరీ విభాగం అర్బన్ మలేరియా జట్లు పోటీపడగా శానిటరీ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, పిఆర్ఓ ఆయూబ్ అలీ, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, బయాలజిస్ట్ మాధవరెడ్డి, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హార్టికల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డ్ సర్వే నిర్వహణకు సమగ్ర సమాచారం సేకరించండి

**– బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**– 32వ డివిజన్ లో క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహణ తీరు పరిశీలన**



**వరంగల్ సిటీ, జనవరి 18(ప్రజాజ్యోతి):** రేషన్ కార్డ్ సర్వే నిర్వహణలో భాగంగా సమగ్ర సమాచారం సేకరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. శనివారం కమిషనర్ వరంగల్ పరిధి 32 వ డివిజన్ ఎస్ ఆర్ ఆర్ తోటలో కొనసాగుతున్న సర్వేను, దరఖాస్తు దారుల నుండి సేకరిస్తున్న సమాచార వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్వే నిర్వహణ తీరు గురించి సిబ్బంది శిక్షణను అందజేయడం జరిగిందని, సూచించిన గైడ్లైన్స్ ప్రకారం లబ్దిదారుల నుండి సమాచార సేకరణ చేయాలని తప్పులతో కూడిన అసంబద్ధమైన సమాచారం నమోదు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఏమైనా అనుమానాలు ఏర్పడితే వెంటనే సంబంధిత అధికారులను చరవాణి ద్వారా సంప్రదించి వాస్తవ సమాచారం నమోదు చేయాలని సిబ్బందికి రోజు వారీగా పూర్తి చేయాల్సిన లక్ష్యాలను ఇవ్వడం జరిగిందని, ఖచ్చితం గా అట్టి లక్ష్యాలను చేరుకోవాలని కమిషనర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గిరిబాబు, లింగమూర్తి, వార్డ్ ఆఫీసర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

**వెంకటాపురం,జనవరి 18 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని జడ్పీఎస్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.2025 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశానికి వెంకటాపురం,వాజేడు మండలాలకు చెందిన112 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు హాల్ టికెట్లు పొంది100 మంది మాత్రమే హాజరయ్యారు.విద్యాశాఖ నిబంధనల మేరకు పరీక్ష రాసే విద్యార్థులు తల్లిదండ్రులతో ఉదయం10 గంటలకు ముందే పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. విద్యార్థులు పరీక్ష రాసే సమయంలో వెంకటాపురం తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య సిబ్బందితో కలిసి పరిక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షా కేంద్రం వద్ద వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి. కుమార్,ఎస్సై కొప్పుల.తిరుపతిరావు ఆధ్వర్యంలో సివిల్ పోలీస్ సిబ్బంది,సిఆర్పిఎఫ్ జవాన్లు బందోబస్తు నిర్వహించారు.పాలేరు నవోదయ విద్యాలయం నుండి పర్యవేక్షణ అధికారిగా వచ్చిన రామకృష్ణ,ఐదుగురు ఇన్విజిలేటర్లతో నిబంధనల ప్రకారం పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్టు ఎంఈఓ జీవివి సత్యనారాయణ తెలిపారు.





# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్

**టేకుమట్ల జనవరి 18 ప్రజాజ్యోతి న్యూస్**

టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఇసి మెంబెర్ సంగి రవి తండ్రి సంగి రత్నం ఇటీవల అనారోగ్యం తో మరణించినారు. ఈవిషయం తెలుసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ దుబ్యాల గ్రామానికి పోయి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి సంగి రవి కి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య,బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ దూడపాక సుమన్, జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు మారేపెల్లి బిక్షపతి,మండల్ ప్రెసిడెంట్ సంగి రవివర్మ,ప్రశాంత్,శ్రీనాద్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన కోటగిరి సతీష్ గౌడ్



**టేకుమట్ల జనవరి 18 ప్రజాజ్యోతి న్యూస్** టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ రూపొందించిన కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ని శనివారం రోజున పార్టీ నాయకులతో కలిసి సతీష్ గౌడ్ ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేస్తూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ని తీసుకోవాలని పార్టీ తరపున రూపొందించినట్లు ఆయన తెలిపారు.ప్రతి ఇంటికి ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ప్రతి ఇంట్లో కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఉండేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ నాయకులు,సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలవన్మరణాలకు పాల్పడుతున్న యువత

**వెంకటాపురం,జనవరి 18(ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం విద్యాబుద్ధులు నేర్చుకొని తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటూ వృద్ధాప్యంలో జన్మనిచ్చిన వారిని కంటికి రెప్పలా కాసుకుంటూ కళ్ళ ముందు ఉన్నతంగా బ్రతకాల్సిన యువత క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతు అర్ధాంతరంగా తనువు చాలించి కన్నవారిని పుట్టెడు దుఃఖానికి గురి చేస్తున్నారు.శనివారం బర్లగూడెం పంచాయతీలోని మహితాపురం గ్రామానికి చెందిన వాసం.శరత్, వీరభద్రవరం గ్రామానికి చెందిన మడకం.సతీష్ పురుగుమందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన 108 అంబులెన్స్ సహాయంతో వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అందించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఇరువురిని ఏటునాగారం హాస్పిటల్ కు పంపించడం జరిగింది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యండి

**-ఎమ్మార్పీఎస్**

**గార్ల, జనవరి 18(ప్రజా జ్యోతి)**




గార్ల మండలం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గిన్నారపు మురళితారక రామారావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో శాంతియుత సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పించి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చేసుకోవచ్చని చెప్పిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఆలస్యం చేయకుండా అమలు చేయడం కోసం మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 తారీఖు న హైదరాబాదులో 1000 గొంతుకలు లక్ష డప్పు శబ్దాలతో ప్రభుత్వాన్ని మేలుకొలుపు సభ నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు,మండలంలో ఉన్నటువంటి మాదిగ సమాజం యావత్తు ఊరుకోక డప్పు ఊరు జనాలందరూ కదిలి హైదరాబాదు కు వచ్చి ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు, ఈనెల 30వ తారీకు నుంచి ఫిబ్రవరి 5వ తారీఖు వరకు గార్ల మండలంలో ఉన్న 18 ఎస్సీ కాలనీలను,గ్రామాలను పర్యటించి ప్రజల్ని చైతన్యం చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, గార్ల మండల నాయకులు తిప్పారపు హనుమంతరావు, ఇమ్మడి వెంకన్న, దేశపాక మురళికృష్ణ, దుడేపంగు వెంకన్న, చింతా ఉపేందర్, అంకెపాక కిరణ్, ఇమ్మడి సిద్ధు, మెరుగు కృష్ణ, ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల గారు పాల్గొన్నారు.

# తెలుగుదనానికి ప్రతిరూపం ఎన్టీఆర్

**- ఎన్టీఆర్ అభిమాని టి.రమేష్,టీడీపీ నాయకులు**

**మరిపెడ,జనవరి18(ప్రజాజ్యోతి)**



తెలుగు జాతి ఎన్నెక్షైనా మరువలేని నాయకుడు,తెలుగుదనానికి ప్రతిరూపం దివంగత ఎన్టీఆర్ అని,ఆయన తెలుగు వారికోసం చేసిన సేవలు,ఆంధ్రరాష్ట్రం అభ్యున్నతికి తెచ్చిన సంస్కరణలతో నేడు అంతా సుభిక్షంగా ఉన్నామని నందమూరి తారక రామారావు మరిపెడ అభిమాని టి.రమేష్,టీడీపీ నాయకులు అభిప్రాయపడ్డారు.శనివారం అభిమాని తాదూరి రమేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని మరిపెడ మునిసిపల్ కేంద్రంలో నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, బ్రెడ్ అందించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రజల అభ్యున్నతికై తెలుగు దేశం పార్టీ స్థాపించి ప్రత్యేక్షంగా ప్రజలకు ఎంతో సేవ చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.ఆయన వెండి తెరపై రాముడిగా, కృష్ణుడిగా చేసిన కళా ప్రదర్శన నిజజీవితంలో దేవుళ్లను సైతం ఆయన రూపంలో ఊహించుకునేలా కట్టిపడేశాయన్నారు. ఆయన ప్రపంచంలోని తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడన్నారు. ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని టీడీపీ బలోపేతానికి ఆ పార్టీ నాయకులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లికొండ హనుమంతు,టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు గండి సత్యనారాయణ,పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షుడు,మామిడాల వెంకన్న, టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇరుగు రవి,పొన్నం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి - సేవా కులాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి

**విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల**

**గార్ల,జనవరి 18(ప్రజా జ్యోతి)**



భారతదేశంలో 80 శాతం పైగా వున్న ఉత్పత్తి - సేవ కులాల ప్రజలు సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రముఖ న్యాయవాది, విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల అన్నారు. శనివారం గార్ల మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ నోపా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విశ్వ జంపాల ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధిపత్య దోపిడి కులాల వారు పాలక వర్గాలుగా వుంటూ సమాజానికి కావలసిన ఉత్పత్తి, సేవలను అందిస్తున్న ఉత్పత్తి - సేవకులాల ప్రజలను అన్ని రంగాల్లో అణగదొక్కుతూ వెనకకు నెట్టి వేయడం మూలంగానే ఆయా ఉత్పత్తి సేవకులాల ప్రజలు అధికారానికి, ఆర్థిక అభివృద్ధికి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గాల తీరు మారకుంటే అధికార పీడుతులుగా మారిన బహుజనులు పాలకవర్గాలపై తిరుగుబాటు జెండా ఎగురవేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్యం పేరుతో కొన్ని కులాల వారు మాత్రమే అధికార అధికారాన్ని చేపడుతూ అన్ని వర్గాల ప్రజలకు చెందవలసిన సహజ సంపదలపై వనరులపై ఆధిపత్య ధోరణిలతో పరిపాలన కొనసాగించడం దుర్మార్గ చర్యగా ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ అనేక ఉత్పత్తి - సేవకులాల ప్రజలు చట్టసభల్లో లేకపోవడం ప్రజాస్వామ్యంలో సామాజిక కుట్రగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మంగలి సంక్షేమ సంఘం గార్ల మండల అధ్యక్షులు జంపాల సతీష్, నాయకులు మంగళగిరి వెంకటేశ్వర్లు, మంగళగిరి మాధవరావు, మేడిపల్లి దుర్గా ప్రసాద్, మేడేపల్లి సైదులు, జంపాల శ్రీనివాస్, దూదిపాల రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యం

**జిల్లా నెహ్రూ యువ కేంద్ర డైరెక్టర్ మచ్చ రాజు**



**రాయపర్తి ,జనవరి 18, ప్రజా జ్యోతి:** మండలం లోని తిరుమలయపల్లి గ్రామంలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో శనివారం బ్లాక్ స్థాయి క్రీడలు కబడ్డీ,వాలీ బాల్, బ్యాడ్మింటన్, పరుగు పందెం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ యువకేంద్రం డైరెక్టర్ మచ్చ రాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వంనీ కి ఎంతగానో దోహదపడతాయి అన్నారు. అలాగే యువత సమాజంలో జరిగే చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలపై ధ్యాస పెట్టి పుట్టిన ఊరికి పేరు తేవాలని వారు యువతను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిమి రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ కుమారస్వామి,నెహ్రూ యువకేంద్రం వాలెంటర్ నవీన్, క్రీడాకారులు, గ్రామస్తులు యాదగిరి,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ కూల్చిన వ్యక్తిపై కేసు నమోదు

**- స్థలం కోర్టు వివాదంలో ఉందంటూ కబ్జాయత్నం చేసిన ఘనుడు**



**వరంగల్ సిటీ, జనవరి 18(ప్రజాజ్యోతి):** స్థలం వివాదంలో ఉందంటూ దేశాయిపేట ప్రాంతంలో లక్షల రూపాయల విలువైన స్థలాన్ని కబ్జా చేసి ఏకంగా బోర్డు పాతాడు కోట సతీష్ అనే వ్యక్తి. ప్రధాన పార్టీలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యకుడి నంటూ ఈ కబ్జా తతంగానికి తెర లేపాడు. కాశీబుగ్గకు చెందిన వ్యక్తి 20వ డివిజన్ లో ప్రధాన పార్టీ నాయకుడుగా ప్రచారమవుతూ కబ్జాలు చేస్తున్నట్టు ఆరోపణలు వెలువడుతున్నాయి. దేశాయిపేట నుండి ఏనుమాముల మార్కెట్ కు వెళ్ళే ప్రధాన రహదారిలో దాదాపు లక్షల రూపాయల విలువైన భూమిలో పాగా వేసినట్టు బాధితుడు తెలిపాడు. సర్వేనంబర్ 271/ఏ లో 85 గజాల స్థలం ఈ నెల 4న రిజిస్ట్రేషన్ చేసుకున్నానన్న బాధితుడు, అట్టి స్థలంలో 2022వ సంవత్సరంలో ఆ స్థలం కోర్టు వివాదంలో ఉందంటూ అందరినీ తప్పుతోవ పట్టించి, పోలీసులకు బయనా పత్రాలు చూపెట్టి నమ్మించే ప్రయత్నం చేశాడని, నిర్మించిన ప్రహరీ గోడను సైతం కూల్చి, బోర్డు పాతి వెళ్ళాడని, అందుకు లక్ష రూపాయల ఆస్థి నష్టంతో పాటు, స్థలం వివాదంలో ఉంటే ఎవరూ కొనుగోలు చేయరని, నష్ట పరిహారం చెల్లించే విధంగా పోలీసులు చర్యలు తీసుకుని, అక్రమంగా గోడను కూల్చిన బీజేపీ నాయకుడు అయిన కోట సతీష్ పై కేసు నమోదు చేయాలంటూ ఏనుమముల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని బాధితుడు తెలిపాడు. పూర్తి వివరాలు సేకరించిన ఎనుమాముల పోలీసు స్టేషన్ ఎస్సై రాజు కేసు ఎఫ్ఐఆర్ (14/2025) నమోదు చేసినట్టు బాధితుడు తెలిపాడు.

## జేఎన్టీయూ నుంచి డాక్టరేట్ పొందిన దాసరి శైలజ

**జేఎన్టీయూ నుంచి డాక్టరేట్ డిగ్రీ పట్టా పొందిన దాసరి శైలజ**

**గార్ల, జనవరి 18(ప్రజా జ్యోతి)**

గార్ల మండల నివాసి గార్ల మండల కేంద్రానికి ప్రభుత్వ ఆసుపత్రి కి వెనుక ఉండే బజార్ లో నివాసం ఉండేవారు. చెందినటువంటి దాసరి రాజయ్య వెంకట లక్ష్మీ ల ఆరవ సంతానం దాసరి శైలజ చిన్న తనం నుండి చదువు పట్ల మక్కువ ఎంతో కష్టం,పట్టుదల తో చదివి జేఎన్టీయూ నుండి డాక్టరేట్ పొందడం చాలా గర్వంగా ఉందని శైలజ తరుపు బంధువులు మరియు స్థానికులు పేర్కొన్నారు. ప్రస్తుతం శైలజ వరంగల్ లో ఉన్న కాకతీయ యూనివర్సిటీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ లో జేఎన్టీయూ లో హబ్ హైదరాబాద్ నుంచి గార్ల కి చెందిన దాసరి శైలజ డాక్టరేట్ అందుకున్నారు. " ఆప్టిమైజ్డ్ ట్రస్ట్ బేస్ట్ ఫ్రీక్వెన్సీ అలోకేషన్ ప్రోటోకాల్ ఫర్ పాత్ ఆప్టిమైజేషన్ ఇన్ వేకవ్ రేడియోలో"లు అనే అంశంపై సమర్పించిన పరిశోధనా గ్రంథానికి డాక్టరేట్ లభించినట్లు తెలిపారు. అవార్డు శ్రీమతి



దాసరి శైలజకు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్లో డిగ్రీ పేరుతో ఆప్టిమైజ్డ్ ట్రస్ట్ బేస్ట్ ఫ్రీక్వెన్సీ అలోకేషన్ ప్రోటోకాల్ ఫర్ పాత్ ఆప్టిమైజేషన్ ఇన్ వేకవ్ రేడియోలో" దాసరి శైలజ సమర్పించిన ఎగ్జామినర్ల ప్యానెల్ సిఫారసుల మేరకు విశ్వవిద్యాలయం ఆమోదించింది.తో శ్రీమతి దాసరి శైలజ మరియు తాత్కాలికంగా ప్రకటించబడింది లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డుకు అర్హత సాధించారు. ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ. పీహెచ్డీలో సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్పై పరిశోధనలు చేసిన దాసరి శైలజ హైదరాబాద్ జేఎన్టీయూ నుంచి డాక్టరేట్ డిగ్రీ పట్టా సాధించారు.

## లారీల సమ్మెకు మద్దతుగా తీన్మార్ మల్లన్న టీం

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 18**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం కాకతీయ లారీ అసోసియేషన్ వారి సమస్యల పరి ష్కారానికి నిరవధిక సమ్మె వంటావార్పు కార్యక్రమానికి తీన్మార్ మల్లన్న టీం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మరియు టీం సభ్యులు మద్దతి ఇవ్వడం జరిగింది భూపాలపల్లి జిల్లా గణపురం కాకతీయ లారీ అసోసియేషన్ గత తొమ్మిది రోజులుగా రిలే నిరవధిక సమ్మెలో నిర్వహిస్తున్నారు భూపాలపల్లి కూల్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ వారు పెంచవలసిన కిరాయిలు పెంచకుండా ఆ యొక్క అసోసియేషన్లు ప్రధానంగా కొందరు ముఖ్య పదవులలో ఉండి మీరు ఏం చేస్తారో చేసుకోండి అని తీరున వ్యవహరిస్తున్నారు దీనికి నిరసనగా లారీ ఓనర్ లందరూ తొమ్మిది రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు గత 30 సంవత్సరాల నుండి భూపాలపల్లిలో వెయ్యి కుటుంబాలకు పైగా ఈ బొగ్గు లారీల మీదనే ఆధారపడి జీవనోపాధి కొనసాగిస్తున్నారు ఈరోజు టైర్ రేట్ డీజిల్ ఇన్సూరెన్స్ స్పేర్ పార్ట్స్ రేట్లు విపరీతంగా పెరిగిపోయినాయి కానీ లారీ కిరాయి రేట్లు ఒప్పందం ప్రకారం పెంచడం లేదు వారి న్యాయమైన డిమాండ్లు దీనికి



సంబంధించి భూపాలపల్లి జీఎం గారు మరియు స్థానిక శాసనసభ్యులు చొరవ తీసుకొని వీరి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాలని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు లేనియెడల వీరు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం ప్రతిరోజు పాల్గొంటుందని రవి పటేల్ లారీ ఓనర్స్ కి చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా నాయకులు గండు కరుణాకర్ శ్యామల చంద్రశేఖర్ మడే సంతోష్ పాల్గొన్నారు

## ఘనంగా నందమూరి తారకరామారావు వర్ధంతి

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 18**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు. సినీ రాజకీయ రంగాలకు లో విశ్వవిఖ్యాతుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరుపేదలకు ఆహార భద్రత కల్పించి,పక్క ఆవాసం కల్పించడం లక్ష్యంగాఎన్నో సంక్షేమ పథకాల అమలు చేసిన పేదల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మహానుభావుడు ఎన్టీఆర్ అని టిడిపి జిల్లా నాయకులు రాజ్ పురోహిత్ గణేష్ పేర్కొన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని ఘనపురం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తెలుగుజాతికి, సంస్కృతికి భాషకు ఎనలేని సేవలందించడని కొనియాడారు. అంతేకాక సినీ రంగంలో ప్రవేశించి పేద ప్రజలకు సేవ చేయాలని దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపాడని అన్నారు. అదేవిధంగా ముఖ్యంగా యువతకు రాజకీయాలను నేర్పి ఆదర్శవంతమైన పరిపాలన అందించిన మహానుభావుడు వ ఎన్టీఆర్ ఒక్కడేనని పేర్కొన్నారు. అలాగే తెలుగు జాతి గౌరవాన్ని పెంచేందుకు ఎంతో కృషి చేసి దేశంలో తెలుగు భాషకు వన్నెతెచ్చిన మహానుభావుడు అన్నారు. అంతేకాక పేదలకు ఒక్క రూపాయలకే కిలో బియ్యం, ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మించి అందించి పేదల జీవితాల్లో మెరుగులు నింపడం జరిగిందని కొనియాడారు. అలాంటి మహానుభావుడిని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఏనాడు మర్చిపోరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా సీనియర్ నాయకులు సిరిగినేని బాబురావు, దండుగుల అశోక్, టిడిపి ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**– ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్**

**మరిపెడ,జనవరి18(ప్రజాజ్యోతి)**

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. శనివారం ఆయన డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది కాలంలో మరిపెడ మండలంలో కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కులు రూ.3.14కోట్లు లబ్ధిదారులకు అందించామన్నారు. మరిపెడలో వంద పడకల ఆస్పత్రికి రూ.26కోట్ల ఫైనాన్స్ క్లియరెన్స్ కూడా తీసుకొచ్చామని, త్వరలోనే పనులు కూడా టెండరింగ్ అయి ప్రారంభమవుతాయన్నారు.అదే విధంగా మరిపెడలో మునిసిఫ్ కోర్టు, సబ్ రిజిస్ట్రార్ కార్యాయలం,వ్యవసాయ మార్కెట్ కూడా త్వరలో తీసుకొస్తామన్నారు.ఇక రూ.156 కోట్లతో కురవి మండలం అయ్యగారిపల్లి వద్ద ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేశామన్నారు.అంతే కాకుండా డోర్నకల్ మండలంలో అధునాతనమైన పరికారాలతో స్కిల్ డెవలప్ మెంట్ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు.



తహసీల్దార్ డి.సైదులు,సీఐ రాజ్ కుమార్,ఆర్ఐ శరత్ కుమార్,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,మాజీ సర్పంచులు భూక్య కృష్ణ పానుగోతు రాంలాల్, మండల నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి,షేక్ అఫ్జల్, మాజీ ఎంపీటీసీ సూరబోయిన ఉప్పలయ్య, బోర గంగయ్య,ముదిరెడ్డి లక్ష్మారెడ్డి, గండి వీరభద్రం,బొడ్డు వెంకన్న, గుండగాని వెంకన్న,సర్వర్,యాకుబ్ పాషా,అలువాల ఉపేందర్, మాలోతు బీకూ నాయక్,జిల్లా మైనార్టీ నాయకులు సయ్యద్ అఫ్సర్, యువనాయకులు కుడితి నర్సింహా రెడ్డి, గుర్రం నవీన్,జర్పుల విజయ్, బానోత్ నరేష్,జాటోతు సురేష్,కాంగ్రెస్ కార్యకర్తలు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విమల్ సీడ్స్ ప్రదర్శన

**చిట్యాల ( ప్రజా జ్యోతి )** జనవరి 18, నాణ్యమైన మిర్చి విత్తనాలను ఎంచుకోవాలని రైతు రుణముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు శనివారం మండలంలోని జూకల్ గ్రామంలో రైతు గుర్రం మహేందర్ వ్యవసాయ క్షేత్రంలో చావు చేస్తున్న అధిక పూత ఖాతా తో కూడిన మిర్చి పంటను నాగుల వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విమల్ సీడ్స్ వారి ఆదిత్య 2277 విత్తనాలను పరకాల లోని ఆగ్రోస్ ఏజెన్సీ ద్వారా విక్రయించి సాగు చేశాడని అన్నారు సాంకేతికతతో వచ్చేటువంటి విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు సుమారుగా 400 మంది రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మిరెడ్డి రాజు డిస్ట్రిబ్యూటర్ పరమేశ్వర ఆగ్రో ఏజెన్సీస్ దేవ సతీష్ డిస్ట్రిబ్యూటర్ దేవా సందీప్ విమల్ సీడ్స్ ఎండిఓ లు కొడాలి రాజు నాగుర్ల విక్రం తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబానికి పరామర్శ

**రాయపర్తి, జనవరి 18, ప్రజాజ్యోతి.**



రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో పసునూరి సమ్మయ్య మామ వంగ రాజయ్య శనివారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్గబ్బేట లక్ష్మి యాకయ్య, పార్టీ ముఖ్య నాయకులు లేతకుల సుధాకర్ రెడ్డి, బైరు యాకన్న, కోలా నాగరాజు, చెన్నంగి, బాధ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం

**– ఆస్తి పన్నులో 50శాతం తగ్గుదల**

**– మరిపెడ మునిసిపల్ చివరి కౌన్సిల్ తీర్మానం**



**మరిపెడ,జనవరి18(ప్రజాజ్యోతి)** మరిపెడ మునిసిపాలిటీలోని ప్రజలకు ఆస్తి పన్నులో తగ్గుదల కోసం శనివారం మరిపెడ మునిసిపల్ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ గుగులోతు సింధూర రవి నాయక్,కమిషనర్ కే. నరేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మరిపెడ పురపాలక సంఘం పరిధిలో గృహాలకు గల ఆస్తి పన్ను 50 శాతం తగ్గించాలని కోరుతూ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్,ప్రభుత్వానికి సిఫారసు చేశారు.మునిసిపాలిటీ పరిధిలో గృహాలకు విధించిన ఆస్తిపన్ను ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కంటే ఎక్కువగా ఉందని,ఇళ్లకు ఆనుకుని ప్రక్కనే మున్సిపాలిటీ పరిధిలోని ఇళ్లకు విపరీతమైన పన్ను వ్యత్యాసం ఉండటంవల్ల ఆస్తిపన్ను చెల్లింపులో ప్రజలు ఇబ్బందులకు గురైయ్యారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.దీంతో నిర్ధారణతో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ప్రక్క మున్సిపాలిటీలు తొర్రూర్,డోర్నకల్, మహబూబాబాద్ లో రేటుతో సమానంగా పన్నులను సరిచేయాలని, లేని పక్షంలో ప్రస్తుత ఆస్తి పన్నుల నుండి 50 శాతమైన తగ్గించేలా ప్రభుత్వానికి కౌన్సిల్ నుంచి తీర్మానం చేసి పంపినారు.డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ సూచనలతో వినతి పత్రం ప్రభుత్వానికి నివేదించినట్లు కోరం తెలిపింది. ఈ తీర్మానం సీఎండీఏ కార్యాలయం నుంచి అనుమతి పొందితే మునిసిపల్ ప్రజలకు భారీ ఉపశమనం లభించనుంది.ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు బానోత్ శ్రీను,రేఖ లలితా వెంకటేశ్వర్లు, పానుగోతు సుజాత వెంకన్న,బోడ పద్మ కోటేష్,ఊరుగొండ శ్రీనివాస్,బానోత్ కిషన్,వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, బాదవత్ హతిరాం,ఎడెల్లి పరశురాములు,బయ్య బిక్షం,గంధసిరి ఉపేంద్రా లింగమూర్తి,జాటోతు కౌసల్యా గణేష్, కోఆప్షన్ సభ్యులు ఉప్పల నాగేశ్వర రావు,షేక్ మక్సూద్, మునిసిపల్ మేనేజర్,కే. శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

# పారదర్శకంగా సర్వే నిర్వహించాలి సర్వే వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలి

**జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 18** పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సర్వే వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలనిజిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి అన్నారు శనివారం గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి, భూపాలపల్లి మండలం సుభాష్ కాలనిలో జరుగుతున్న రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. తనిఖీలో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చేస్తున్న ఈ సర్వేలో అర్హులైన ఏ ఒక్కరు మిస్ కావొద్దని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియను ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పలు సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ వివరాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనలో సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు . క్షేత్రస్థాయి విచారణ ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణకు సన్నద్ధం కావాలని అన్నారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో క్షేత్రస్థాయిలో విచారణ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులకు అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో జాభితాను చదివి వినిపించడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, గణపురం, భూపాలపల్లి తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట జైత్రయాత్రను జయప్రదం చేయండి

**– టియుఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** 19న మానుకోటలో జరుగు తెలంగాణ ఉద్యమ కారుల జైత్రయాత్రను జయప్రదం చేయాలని టఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాలయాపన చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన ఇప్పటివరకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వడానికి మనసు రావడం లేదని అన్నారు.తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ కారులు తిరిగి తమహక్కుల కోసం మరో పోరాటం చేయాల్సి రావడం విచారకరమని అన్నారు.ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమ కారులంతా తప్పనిసరిగా అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను చింపడం సిగ్గుచేటు



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 18,** మండల కేంద్రంలోని కైలాపూర్ గ్రామ శివారులో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని దుండగులు శుక్రవారం రాత్రి చింపివేయడం సిగ్గుచేటని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ అన్నారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండడానికి స్థానిక పోలీస్ స్టేషన్ యందు శనివారం ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మడికొండ రవీంద్రరావు ఎర్రగొండ రాజేందర్ మాజీ మార్కెట్ డైరెక్టర్లు దామెర రాజు చిలుముల రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

# గార్ల పెద్ద చెరువు శిఖం భూములను కబ్జా దారుల నుండి కాపాడాలి–అఖిలపక్షం

**గార్ల, జనవరి18(ప్రజా జ్యోతి)**



గార్ల: సీతంపేట సమీపంలో ఉన్న గార్ల పెద్ద చెరువు శిఖం భూముల కబ్జాదారుల ఉండి కాపాడాలని అఖిలపక్షం నాయకులు కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన అఖిల పక్షం, ఆయకట్టు రైతుల సమావేశంలో వారు మాట్లాడారు. దాదాపుగా 490 ఎకరాల చెరువు శిఖం భూములు ఉండగా, సుమారుగా 130 ఎకరాల చెరువు భూములను కబ్జాదారులు ఆక్రమించుకున్నారని, గతంలో సర్వే చేసి ట్రేంచ్ ఏర్పాటు చేసి అధికారులు నిర్లక్ష్యంగా వదిలి వదిలేయడంతో కబ్జాదారులు మళ్ళీ రెచ్చిపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ సమావేశంలో నాయకులు రాజారావు, సత్యవతి,కృష్ణ రెడ్డి లు ఉన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపీ కడియం కావ్య

**వరంగల్ సిటీ, జనవరి 18 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం చేపట్టబోతున్న కార్యక్రమ ప్రచార పోస్టర్ ను శనివారం వరంగల్ ఎంపీ కడియం కావ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్య వినియోగం లేని తెలంగాణ రాష్ట్రం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను జాగృతం చేసేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ



టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ నారగోని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీ రావుల నరేష్, జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, కార్యనిర్వాహక సభ్యులు నీరుటి శ్రీహరి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ధూప దీప నైవేద్యం అర్చక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగ దక్షిణామూర్తి.**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 18:** జయశంకర్ భూపాల పల్లి జిల్లా దూప దీప నైవేద్య అర్చక సంఘం 2025 నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ధూపదీప నైవేద్య అర్చకులకు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి కలెక్టర్ తో మాట్లాడి భవనం నిర్మిస్తానని, ధూపా దీప నైవేద్యకులకు ప్రభుత్వం ప్రతినెల ఇచ్చే గౌరవితనాన్ని సకాలంలో వచ్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇండ్లు లేని నిరుపేద ధూప దీప అర్చకులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని తెలిపారు.ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యలకై ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగ దక్షిణామూర్తి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి కర్నే సాంబయ్య, జయ శంకర్ జిల్లాఅధ్యక్షులు సిరసనగండ్ల వెంకటరమణాచార్యులు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి నంది విజయ్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రపాలా మహాదేవ్, జిల్లా కోశాధికారి సాంబశివుడు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధూప దీప నైవేద్య అర్చకులు పాల్గొన్నారు.



# ములుగు జిల్లాకు వచ్చిన మందకృష్ణ మాదిగను కలిసిన రమేష్ వర్మ

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ములుగు జిల్లా పర్యటనకు రాగా తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ కలిసి చిన్న సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7 హైదరాబాద్ లో వెయ్యి గొంతుకలు లక్ష డప్పులతో మాదిగలందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జాతి కోసం గత 32 ఏళ్ళుగా పోరాడుతున్న మంద కృష్ణ మాదిగకు తెలంగాణ ప్రజాసేన పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు.ఫిబ్రవరి 7న తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ మాదిగ జాతి బిడ్డలంతా డప్పులు పట్టుకొని కదిలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు రౌంటాల జనార్ధన్,ములుగు మండల అధ్యక్షుడు రత్నం దామోదర్,తెలంగాణ ప్రజా సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సమ్మక్క సారలమ్మ మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**మంగపేట, జనవరి 18** మంగపేట మండల కేంద్రంలో గల సమ్మక్క సారలమ్మ మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ ని ములుగు జిల్లా కలెక్టర్ సందర్శించి వివరాలు ' వృత్తి ' స్వచ్ఛంద సంస్థ అధికారుల నుండి తెలుసుకున్నారు. అదేవిధంగా నిర్మాణంలో గల మంగపేట బస్టాండ్ ని సందర్శించి బస్టాండ్ నిర్మాణం త్వరితగతులు పూర్తి కావాలని సంబంధిత కాంట్రాక్టర్ను ఆదేశించారు. అదేవిధంగా బస్టాండ్ ఆవరణ లో వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణలో డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని ఏఈ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల తాసిల్దార్



శ్రీ టి రవీందర్, ఎంపీడీవో బద్రు నాయక్, అగ్రికల్చర్ ఆఫీసర్, చేరాలు, ఆయా శాఖల సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

## ఒక ప్రశ్నించే గొంతుక మూగమైంది

**చెప్పాలా మరణం పేద బడుగు బలహీన వర్గాలకు తీరనిలోటు ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**



**భీమదేవరపల్లి జనవరి 18 ప్రజాజ్యోతి....** తెలంగాణ ఉద్యమకారుడు దళిత బహుజన నాయకుడు చెప్పలా ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి వారి ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం చిన్ననాటి నుండే అభ్యుదయ భావాలు కలిగిన చెప్పేల ప్రభాకర్ చిన్నతనంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్రగా పోషించి మాతో పాటుగా అనేక పోరాటాలలో తన వంతు సహకారం అందించిన మహానేతగా చనిపోవడం బాధాకరం వారి లేని లోటు ఈ ప్రాంత ప్రజలకు కాక కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు,హనుమకొండ జిల్లాకు తీరని లోటు, బాధాకరం వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం అన్నారు .వారి ఆశయ సాధన కోసం ఈ ప్రాంత ప్రజలకు పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు విద్యా వైద్యం ఉపాధి ఇళ్ల స్థలాలు ఇండ్లు దక్కేవరకు ప్రజా ఉద్యమాలు ప్రోత్సహిస్తామని చాడ వెంకట రెడ్డి తెలిపారు . ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి. కర్రె బిక్షపతి.. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్.. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్.. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపే మల్లేష్.. నాయకురాలు గూడెం లక్ష్మి.. తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు - లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి



**శాయంపేట జనవరి 18 ప్రజా జ్యోతి:** వెయ్యి గొంతులు, లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ శాయంపేట మండల కమిటీ స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కార ముఖేష్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో కమిటీ అధ్యక్షత వహించగా జన్ను దినేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమని, భారత అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు తీర్పుకనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న తలపెట్టిన వేయి గొంతులు - లక్ష డప్పుల దండోరా సంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి బీసీ కవులు, కళాకారులు మేధావులుగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, మాదిగల పోరాటానికి సంఘీభావంగా అణగారిన వర్గాల ప్రజలు సంకకు డప్పేసుకుని హైదరాబాద్ కు తరలిరావాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ మారేపల్లి బుజ్జన్న రేణిగుండ్ల సదయ్య మాదిగ, మస్కే సదయ్య మాదిగ, అరికిల్ల దేవయ్య మాదిగ, మామిడి భాస్కర్ మాదిగ తుడుం వెంకటేష్ మాదిగ బొమ్మకంటి రవీందర్ మాదిగ బొమ్మ కంటి సాంబయ్య మాదిగ మామిడి తిరుపతి పెంబర్తి భరత్ చంద్ర మాదిగ రంగు బాబు మాదిగ మారెపల్లి మోహన్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో పై ఎమ్మెల్యే అగ్రహం

**శాయంపేట జనవరి 18 ప్రజా జ్యోతి :** ప్రభుత్వం ఈ నెల 26 నుంచి నాలుగు కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు శనివారం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పెద్దకోడెపాక గ్రామంలో నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక కు సంబందించి ఫీల్డ్ వెరిఫికేషన్ ను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నాలుగు పథకాలపై సర్వే జరుగుతున్న విషయం ప్రజలకు ఎలాంటి సమాచారం అధికారులు ఇవ్వలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎంపీడీవో ఫణి చంద్ర, ఇతర అధికారులను ప్రజలకు సమాచారం ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించగా పొంతన లేని సమాచారం చెప్పడంతో వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి మండల స్థాయి అధికారుల పనితీరు బాగాలేదని వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ సందర్భంగా ఈ నెల 26 న రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి, గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ఫీల్డ్ విజిట్ ను పరిశీలించి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా,లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో క్షేత్రస్థాయిలో గ్రామాలలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకొని వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు.





## వీరన్న సన్నిధిలో మాజీ ఉపముఖ్యమంత్రి కడియం ప్రత్యేక పూజలు

**భీమదేవరపల్లి జనవరి 18 ప్రజా జ్యోతి...** వీరన్న సన్నిధిలో స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా ఆయన నాయకులతో కలిసి కొత్తకొండ వీరభద్రస్వామిని దర్శనం చేసుకోవడం జరిగింది. కొత్తకొండ దేవస్థానమునకు విచ్చేసిన నాయకులకు దేవాలయం అర్చకులు, కార్యనిర్వాణాధికారి, ఉత్సవ కమిటీ చైర్మన్ ఘనంగా స్వాగతం పలికి పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు .కొత్త కొండకు విచ్చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ,ప్రజా సమస్యలు పరిష్కారం కావాలని, పంటలు బాగా పండినవి అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకు వెళ్లాలని ప్రజలందరినీ ఆ వీరభద్రుడు చల్లగా చూడాలని భగవంతుని కోరుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వేలేరు మాజీ సర్పంచ్ మల్లికార్జున్, మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి పై అనుచిత వార్తలు తగదు

**భీమదేవరపల్లి కాంగ్రెస్ నాయకులు**



**భీమదేవరపల్లి జనవరి 18 ప్రజా జ్యోతి....** మంత్రిపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ నాయకులు పిడిశెట్టి కనకయ్య అన్నారు. శనివారం మండలంలోని కొత్తకొండలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కనకయ్య మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ భక్తులకు ఇబ్బంది కలగకుండా పూజ నిర్వహించుకున్నారన్నారు. గెస్ట్ హౌస్ వద్ద సామాన్య కార్యకర్త వలె కార్యకర్తలకు ఇబ్బంది కలగకుండా అందరితో కలిసి కింద కూర్చోవడం కొందరు కావాలని మంత్రిపై తప్పుడు వార్తలు రాయడం సరికాదన్నారు. దీన్ని కొంతమంది పాత్రికేయులు మంత్రిని అధికారులు సరిగా పనిచేయడం లేదని ఆరోపించారని నిందలు వేశారన్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండే మంత్రిపై ఆరోపణ చేయడం తగదని తప్పుడు వార్తలు రాయడం సరికాదన్నారు. మంత్రిపై తప్పుడు ప్రచారం చేసిన పలువురి పై కేసు నమోదు చేస్తామని నాయకులు అన్నారు. దేవాలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఆదరి రవీందర్, అశోక్ ముఖర్జీ,చిదురాల స్వరూప అర్జున్, నారగోని నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## గుడుంబా అమ్ముతున్న ముగ్గురి అరెస్ట్

**ఆత్మకూరు, జనవరి 18, ప్రజాజ్యోతి:** గుడుంబా అమ్ముతున్న ముగ్గురి అరెస్ట్ అరెస్ట్ చేశారు. శనివారం గుడుంబా నిర్మూలన కై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పరకాల ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు మండలం నీరుకుల్ల, పెంచికల్ పేట, కటాక్షపూర్, శాయంపేట మండలం నేరేడుపల్లి లలో దాడులు నిర్వహించి గుడుంబా అమ్ముతున్న నీరుకుల్ల కు చెందిన ఓదెల పద్మ,వంగేటి రాజలింగం నేరేడుపల్లి కి చెందిన కడెం రాజయ్య లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి (16) లీటర్ల గుడుంబా,180 మిల్లి లీటర్ల పరిమాణం (15) మద్యం బాటిళ్ళు, (12) బీర్ల ను కూడా స్వాదీనం చేసుకోవడం జరిగింది. ఎక్సయిజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు డీసీ అంజనరావు గారు, అరుణ్ కుమార్ గార్ల ఆధ్వర్యంలో గుడుంబా నిర్మూలన కై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతున్నది. ఎవరైనా గుడుంబా తయారు చేసినా అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ దాడులలో జ్యోతి, సిబ్బంది రవీందర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.



# వీరన్న సన్నిధిలో బిఆర్ఎస్ నాయకుల ప్రత్యేక పూజలు





**భీమదేవరపల్లి జనవరి 18 ప్రజా జ్యోతి...** వీరన్న సన్నిధిలో బి ఆర్ ఎస్ నాయకు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, హన్మకొండ మాజీ జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపెల్లి సుధీర్ కుమార్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి కొత్తకొండ వీరభద్రస్వామిని దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తకొండ దేవస్థానమునకు విచ్చేసిన నాయకులకు దేవాలయం అర్చకులు, కార్యనిర్వాణాధికారి, ఉత్సవ కమిటీ చైర్మన్ ఘనంగా స్వాగతం పలికి పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు .కొత్త కొండకు విచ్చేసిన నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒక ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఒకవైపు ఉత్తర ప్రదేశ్ లో కోట్లాది హిందువులు త్రివేణి సంఘమం వద్ద కుంభమేళా లో పవిత్ర స్నానాలు చేస్తున్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాల్లో పంట చేతికొచ్చి సంక్రాంతి సంబరాలు తెచ్చింది. ముఖ్యంగా మన తెలంగాణ లో సంక్రాంతి పర్వదినం లో ఈ పక్షం రోజులు మొక్కులు చెల్లించుకునే కాలం. పంట చేతికి వచ్చిన వేళ పండించిన పంటను తెచ్చి భగవంతుడికి మొక్కులు చెల్లిస్తారు. ప్రతీ సంవత్సరం సంక్రాంతి వేడుకల్లో భాగంగా ఆత్మీయులతో కలిసి వీరభద్ర స్వామిని దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించి, ఏడాది పాటు పాడిపంటలు బాగుండాలని వేడుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేందర్, మాజీ జడ్పీటీసీ వంగ రవి, మాజీ ఎంపీపీ లు జక్కుల అనితారమేష్, సంగ సంపత్, మహిళా అధ్యక్షురాలు ఏనుగు సత్యవతి, మాజీ కొత్త కొండ ఆలయ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ సురేందర్, మాజీ సర్పంచ్ నాగుర్ల కృష్ణమూర్తి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దార్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు సదానందం, గుడికంధుల రాజు, జక్కుల రాజ్, పూర్ణచందర్, సుధాకర్, ఎర్రోజు వినయ్, శ్రీనాథ్, శానబోయిన రాజు కుమార్, కొమురన్న, కొడారి రవి, జెట్టి రాజేందర్, పవన్ కళ్యాణ్, పిన్నింటి విజయ్, లక్ష్మణ్, పురుషోత్తం యాదవ్, సాయితేజ, కాసగోని పవన్ గౌడ్,లు పాల్గొన్నారు.







## అగ్నిగుండాల్లో భారీగా భక్తజనం

మొదటి పేజీ తరువాయి

ఈ అగ్నిగుండంలో ఎవరైనా నడుస్తారో వారి భీతి భాదలు పోయి సంస్కార దోషములు తొలిగి మనోవాక్కాయ కర్మల నుంచి విముక్తి పొందుతారని భక్తుల విశ్వాసం. భూత ప్రేత పిశాచాది దుష్టశక్తులు నుండి , సమస్త గ్రహ దోషాలు తొలుగుతాయని భక్తుల నమ్మకం. అగ్గిగుండాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ పులి రమేష్ ఎస్ఐ సాయిబాబు నేతృత్వంలో పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకున్నారు.స్వామి వారి బ్రహ్మోత్సవములలో చివరి ముఖ్యమైన కార్యక్రమము. నేడు సాయంత్రం స్వామివారి గ్రామ పర్యటనతో జాతర బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ అగ్నిగుండంలో ఈవో కిషన్ రావు,ఎలుకతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, ఎస్ ఐ లు సాయిబాబు, దివ్య ,సిబ్బంది తదితరులతోపాటు ఉపప్రధాన అర్చకులు కంచనపల్లి రాజయ్య, ముఖ్యఅర్చకులు మొగిలిపాలెం రాంబాబు, వీరబద్రీయులు మహేష్ , తిరుపతి, రమేష్, రవి, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పాత్రికేయులు,భక్తులు నడిచి భక్తిని చాటుకున్నారు.

## ప్రేమ వివాహం చేసుకొని.. వరకట్నం కోసం వేధింపులు

**ఆత్మకూరు, జనవరి 18, ప్రజాజ్యోతి:**

ప్రేమ వివాహం చేసుకుని, ఇద్దరు సంతానం కలిగిన తరువాత వరకట్నం కోసం వేధించిన సంఘటన ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన నాగనబోయిన కల్పన వివాహం నాగనబోయిన అశోక్ తో ఐదు సంవత్సరాల క్రితం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు సంతానం కలిగింది. కొంత కాలంగా వరకట్నం కావాలని కల్పనను వేదిస్తున్నాడు. ఈ క్రమంలో వేధింపులు భరించలేక కల్పన తల్లిగారి ఇంటికి వెళ్ళింది. అశోక్ జనవరి 1న కల్పన తల్లిగారింటికి వెళ్లి బూతు మాటలు తిడుతూ, దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో కల్పనకు, ఆమె తల్లి చేతులు విరిగి, గాయాలైనాయి. శనివారం కల్పన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్తకొండ బ్రహ్మోత్సవాల్లో పలు శాఖల సేవలు అభినందనీయం

**భీమదేవరపల్లి జనవరి 18 ప్రజ జ్యోతి....:** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలలో పలు శాఖల సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు . కొత్తకొండ దేవస్థానం బ్రహ్మోత్సవాలలో ఎంపీడీవో వీరేశం, ఎంపీ ఓ నాగరాజ్ నేతృత్వంలో భీమదేవరపల్లి ,ఎలుకతుర్తి , వేలేర్ మండలాల 46 గ్రామపంచాయతీ కార్యదర్శులు, 146 గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు,37 మంది కారోబర్లు, డి ఎల్ పి ఓ,, ముగ్గురు ఎంపీ ఓ లు,11 ట్రాక్టర్స్, ఎనిమిది ట్రాలీలు, బ్రహ్మోత్సవాల లో పాలుపంచుకున్నారు. కాజీపేట ఏసీపి తిరుమల్ ఆధ్వర్యంలో,ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,ముల్కనూర్ ఎస్సై సాయిబాబు,వంగర ఎస్ఐ దివ్య, పోలీసు సిబ్బంది జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. కొత్తకొండ సబ్స్టేషన్ విద్యుత్ శాఖ ఏఈ శిరీష్ కుమార్, సబ్ ఇంజనీర్ రఘు మోహన్ ,లైన్ ఇన్స్పెక్టర్ సంపత్,లైన్మెన్ వెంకట్ రెడ్డి ,జేఎల్ఎంలు రామకృష్ణ, అరవింద్ ,రాజకుమార్, సాంబయ్య, తదితరులు విశేష సేవలు అందించి 24 గంటల విద్యుత్ సదుపాయం ఎలాంటి అంతరాయం లేకుండా చూశారు. వైద్యశాఖ డాక్టర్ మౌనిక నేతృత్వంలో హెచ్ ఈ ఓ రాజేశ్వర్ రెడ్డి, , ఏఎన్ఎం అనిత కుమారి, హెచ్ఏ రామాంజనేయులు, సత్యవేద, ఆశా కార్యకర్తలు స్వరూప ,గీత, వసంత, సరిత, సఖి కేంద్రం వన్ స్టాప్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ తదితరులు భక్తులకు సేవలు అందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయంలో పనిచేసిన పారిశుద్ధ సిబ్బందికి, అధికారులకు, దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ తో పాటు సభ్యులకు, పాత్రికేయులకు, పోలీస్ సిబ్బందికి,దేవాలయం లో ఉత్సవాలు ఘనంగా ముగిసినందుకు సహాయపడిన అధికారులకు ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి పి కిషన్ రావు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సన్మానం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందచేశారు.








## నూతన ఎంపిడిఓను సత్కరించిన కార్పొరేటర్

**హసన్ పర్తి,జనవరి-18(ప్రజాజ్యోతి):**

హసన్ పర్తి మండల ప్రజా పరిషత్ నూతన ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారపల్లి రామచంద్ర రెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## – ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్

**డోర్నకల్,జనవరి18(ప్రజాజ్యోతి)**

**అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని** ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. శనివారం ఆయన డోర్నకల్ నియోజకవర్గంలోని డోర్నకల్ మండల లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది కాలంలో మరిపెడ మండలంలో కళ్యాణ లక్ష్మీ,షాదీముబారక్ చెక్కులు రూ. 3. 14కోట్లు లబ్దిదారులకు అందించామన్నారు. మరిపెడలో వంద పడకల ఆస్పత్రికి రూ. 26కోట్ల ఫైనాన్స్ క్లీయరెన్స్ కూడా తీసుకొచ్చామని, త్వరలోనే పనులు కూడా టెండరింగ్ అయి ప్రారంభమవుతాయన్నారు. అదే విధంగా మరిపెడలో మునిసిఫ్ కోర్టు, సబ్ రిజిస్ట్రార్ కార్యాయలం, వ్యవసాయ మార్కెట్ కూడా త్వరలో తీసుకొస్తామన్నారు. ఇక రూ. 156 కోట్లతో కురవి మండలం అయ్యగారిపల్లి వద్ద ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేశామన్నారు. అంతే కాకుండా డోర్నకల్ మండలంలో అధునాతనమైన పరికారాలతో స్కిల్ డెవలప్ మెంట్ కళశాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీలత, ఎంపీడీవో శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కోటిలింగం, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుమేర్ , సాధనాల వెంకటేశ్వర్లు, మాధ శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షు, పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు

**ఆత్మకూరు, జనవరి 18, ప్రజాజ్యోతి:** ఆత్మకూరు మండలంలోని నీరుకుల్ల గ్రామానికి చెందిన కొత్తపెల్లి శ్రీకాంత్ ప్రథమ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి అండగా నిలుస్తానని రణధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రణధీర్ రెడ్డి వెంట అర్షం వరుణ్ గాంధీ మాజీ ఎంపిటిసి, వక్కల కుమార్ మాజీ సర్పంచ్ దురుశెట్టి రాంబాబు గ్రామ ఉపాధ్యక్షుడు, ఎన్నపురెడ్డి నాగరాజు మండల ఉపాధ్యక్షులు. దురుశెట్టి శ్రావణ్. కంది కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా: ప్రజల కోసమే నిరంతరం పని చేస్తాం

**డోర్నకల్ జనవరి 18 (ప్రజాజ్యోతి)...**

మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలోని చిలుకోడు సబ్ సెంటర్లో రామన బోయిన రాజు శనివారం వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ సబ్ ఇన్స్పెక్టర్ గడ్డం ఉమా పాల్గొన్నారు. సబ్ సెంటర్ ఫ్యాన్లు కుర్చీలు ఎస్సై చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా చిలుకోడు గ్రామం పై ఉంటాయని వారు తెలిపారు. ఆన్లైన్ మోసాలు ఎక్కువగా ఉన్నాయని వాట్సప్ లింకులు ఓపెన్ చేయరాదని సైబర్ నేరగల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అత్యవసర సమయంలో 1930 కాల్ చేయాలని చెప్పారు. తదనంతరం రమన బోయిన రాజు: మాట్లాడుతూ తన పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని, చెప్పారు. నిరుపేద కుటుంబంలో జన్మించారని అమ్మానాన్నలు చాలా కష్టపడ్డారని, వారు చేసిన పుణ్యం ఫలమే ఈరోజు ఈ స్థాయిలో గ్రామ ప్రజలకు సహాయ సహకారాలు చేస్తున్నానని వ్యాఖ్యానించారు. కష్టం విలువ ఒక వ్యక్తిని కాబట్టి పేదలకు నాకు తోచిన సహాయం చేస్తూ ఉంటానని మున్ముందు ప్రజలు ఇలానే ఆదరించాలని వారికి ఎంతో సేవ చేయాలని సేవ చేసే భాగ్యం నాకు కల్పించాలని చిలుకోడు గ్రామ ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో, యంఎల్ హెచ్ పి సౌజన్య, ఏఎన్ఎం రజిత, సుభాని, గ్రామ పెద్దలు సమ్మెటి శ్రీను, గుండ వెంకన్న బాధరా బోయిన నాగన్న, మంద వెంకన్న, పంది శ్రీనివాస్, కొలిపాక నరసయ్య, నక్క నాగన్న గోరు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన: రమనబోయిన రాజు

**డోర్నకల్ జనవరి 18 ప్రజాజ్యోతి**

డోర్నకల్ మండల చెందిన చిలుకోడు గ్రామంకు చెందిన నిరుపేద, ఏటువంటి జీవనాధారం లేని ఎలమద్ది రాములమ్మ (80) అనే మహిళ, తన ఇద్దరు మనవోడు మనవరాలను కూలి పనులు చ్చేస్తూ జీవన సాగిస్తుంది ఈ పూరి గుడిసె తప్ప ఎలాంటి ఆస్తులు లేవని బోరున విలపించింది ఏ దిక్కు లేని ఆ ఇంటికి సహాయం కోసం రమన బోయినరాజు పాటు 5000/- నగదు సబ్ ఇన్స్పెక్టర్ ఉమా మేడం తో అందజేశారు. సహాయ సహకారాలు రాజు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలోగ్రామ పెద్దలు సమ్మెటి శ్రీను, గుండ వెంకన్న బాధరా బోయిన నాగన్న, మంద వెంకన్న, పంది శ్రీనివాస్, కొలిపాక నరసయ్య, నక్క నాగన్న గోరు లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కేసులు పెట్టాలంటే.. ములుగు ఎక్సైజ్ సిఐకే సాధ్యం..?

**– బెల్ట్ షాపులు పక్కన పెట్టి గుడుంబా వైపు మొగ్గు**
**– బెల్టు షాపులతో మామూళ్ళు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లాలోని గ్రామాలలో బెల్ట్ షాపులు వేలాదిగా ఉన్నాయి.కానీ ఆ వైపు కన్నెత్తి చూడలేదు.బెల్ట్ షాపుల యజమానులు ఒక బాటిల్ పై 50 రూపాయలు ఎక్కువ రేటుకు మద్యం అమ్ముతున్నారు.ఇది సంవత్సరాలు గడిచిన ములుగు ఎక్సైజ్ సిఐ మామూళ్లకు బానిసై బెల్ట్ షాపులపై ఎలాంటి కేసులు పెట్టకుండా వారిపై చర్యలు తీసుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.కానీ కొంతమంది నిరుపేద కుటుంబానికి చెందిన వారు పూట గడవడానికి బరువు పనులు చేయలేక చేసే వృత్తి తప్పు అయినప్పటికీ గుడుంబా తయారీ చేస్తూ గ్రామాల్లో అమ్ముతున్నారు. ఆ అమ్మిన డబ్బులు రావడంతో ఆ నిరుపేద కుటుంబానికి వారు జీవితం గడుపుతున్నారు.ఇదే మంచి సమయమని ములుగు ఎక్సైజ్ సిఐ కనికరం లేకుండా అక్రమ కేసులు పెడుతూ..ఆ పేద కుటుంబాలను వీధిలో పడేస్తున్నాడని నిరుపేద కుటుంబాలకు చెందినవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడుంబా తయారీ ప్రదేశాలకు పోయి ఎవరివో తెలియని గుడుంబా తయారీ బట్టీలు మీవేనని మీపై కేసు పెడతామని బెదిరించి అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.ఇలా చేసినప్పటికీ అధికారులు మాత్రం ఎక్సైజ్ సీఐపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు అంటున్నారు. బెల్ట్ షాపులపై కపట ప్రేమ చూపిస్తున్న సిఐకి ప్రతినెల నెలా ప్రభుత్వం ఇచ్చే జీతంతో పాటు మద్యం షాపు యజమానులు మామూళ్ళు పెద్ద మొత్తంలో అందజేస్తున్నట్లు సమాచారం.బెల్ట్ షాపుల వద్ద మద్యం అధిక రేట్లకు అమ్ముతూ వారి దగ్గర నుండి వచ్చిన అధిక రేట్ల డబ్బులు మద్యం షాపు యజమానులు ఎక్సైజ్ సిఐకి అందజేస్తున్నట్లు సమాచారం.దాదాపు మూడు ఏళ్ళుగా ఎక్సైజ్ సీఐ ములుగు జిల్లా కేంద్రంలో బాధ్యతలు చేపట్టినప్పటికీ ఇప్పటి వరకు అతనిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది.అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సిఐకి ఆశాఖ అధికారులు పట్టించుకోవడం వెనుక మతులబు ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలా సిఐ అక్రమ కేసులు పెట్టడం వల్ల నిరుపేద కుటుంబాలు వీధిన పడుతున్నాయి.ఇప్పటికైనా ఎక్సైజ్ సీఐపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ములుగు జిల్లా కేంద్రం నుండి బదిలీ చేయాల్సిందిగా పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.






## దళితుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి

**డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**

**హసన్ పర్తి,జనవరి-18(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కేంద్ర మంత్రివర్యులు రాందాస్ అధవాలే ని కలిసి తెలంగాణ రాష్ట్రంలో దళితుల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని దేశంలోని అన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణలో విద్యా,వైద్యానికి అధిక నిధులు కేటాయించి అట్టడుగు వర్గాలైన దళిత సంక్షేమానికి కృషి చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రివర్యులకు రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. మరియు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారంలో తనకు పార్టీ నిర్దేశించిన ప్రాంతాలలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా పోలీస్ బ్యూరో చైర్మన్ కొమ్ముల బాబు, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ టీపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ మార్నేని వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాలల్లో ముందుండాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**శాయంపేట జనవరి 18 ప్రజా జ్యోతి:** మహిళలు అన్ని రంగాలల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజ్వల్ రైతు సంఘంతో పాటు ప్రజా ప్రభుత్వం పని పనిచేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఎన్ ఎ సి వారి సహకారంతో ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం శాయంపేట వారి నిర్వహణలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషిని 90 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిష్లన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రాజెక్ట్ కార్యక్రమాల్లో భాగంగా మహిళ సాధికారితను పెంపొందించడం కొరకై జీవనోపాదులు మెరుగుపరచడం కొరకై ఇలాంటి సంయుక్త కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు నైపుణ్యత కలిగించే విధంగా కుట్టుమిషన్ నేర్పించి వారికి కుటుంబ పోషణ వ్యవసాయంగా పోషణకు తోడై నీడై నిలుచుకోవడం కొరకై ఈ ప్రజ్వల్ సహకార సంఘము ఎంతో గాను ఉపయోగపడుతుందని ఈ ప్రజ్వల్ నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు మహిళలు భాగస్వాములు కావాలని అన్నారు. అంతే కాకుండా ప్రజా ప్రభుత్వం కూడా మహిళలను ముందుకు తీసుకురావాలని అనేక వివిధ పథకాలను ప్రవేశపెడుతూ మహిళ సాధికారికను పెంపొందించే దిశగా మహిళ



క్యాంటీన్లను మహాలక్ష్మి పథకము భూమాత పథకము మహిళల పేరు మీదనే కొనసాగాలని ఆలోచనతో చేసినటువంటి కార్యక్రమాలు మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవాలని ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టులో భాగంగా మహిళలను జీవనోపాదులు మెరుగుపరచడం కొరకై ఇలాంటి కార్యక్రమాలను వివిధ సంస్థల వారి సహకారంతో సంయుక్త కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మహిళల్లో చైతన్య పరుస్తూ వారికి జీవనోపాదులు మెరుగుపరచడం కొరకై ఇలాంటి సంస్థలు ఎంతో గాను ఉపయోగపడుతుందని ప్రతి కార్యక్రమంలో మహిళల కు అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ఇలాంటి కార్యక్రమాల్లో చురుగ్గా మహిళలు పాల్గొని ఈ విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎ సి ఏ.డి అశోక్ కుమార్, ఆడెపు సబిత ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ అక్కల రమేష్ పి యు మేనేజర్ మానస చౌదరి మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి బాసం చంద్రప్రకాష్ చల్ల చక్రపాణి చింతల రవిపాల్ మారేపల్లి బుజ్జన్న దుబాస్ కృష్ణమూర్తి సాంబ రెడ్డి సాంబయ్య రవీందర్ వెంకటేశ్వర్లు, మహిళలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యోగులకు ఆటల పోటీలు



**హసన్ పర్తి,జనవరి-18(ప్రజాజ్యోతి):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు, ఎటునాగారం, భూపాలపల్లి, నర్సంపేట్, డివిజన్ పరిధిలోని ఇంజనీర్స్ మరియు ఉద్యోగులు సీఈ ఆధ్వర్యంలో క్రికెట్, షటిల్, బ్యాడ్మింటన్, క్యారమ్స్ పోటీలు హసన్ పర్తి మండలం లోని కిట్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నారు. ఈ ఆటల పోటీలకు సుమారు 65 మంది ఉద్యోగులు పాల్గొంటున్నారు. వృత్తిరీత్యా ఎప్పుడు బిజీగా ఉండే ఉద్యోగులు మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని కార్యక్రమ ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే నారాయణ తెలిపారు.ఈ ఆటల పోటీలలో బసవ ప్రసాద్, డిఈలు గోకారపు శరత్ బాబు, ఆర్ రవికుమార్, యశ్వంత్, గిరిధర్, రమేష్, అసిస్టెంట్ ఇంజనీర్స్ భాస్కర్, ప్రణీత్, డివో సంతోష్ పాల్గొన్నారు.

## దళిత విద్యావంతుడు సంఘాల కిషన్ కు నివాళి

**హసన్ పర్తి,జనవరి-18(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం భీమారం డివిజన్ లో దళిత విద్యావంతుడు సంఘాల కిషన్ అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది, ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ బూర సారంగపాణి గౌడ్, సీనియర్ నాయకుడు శ్రీ గాజాల గోవర్ధన్,డిఆర్డిఏ మాజీ డైరెక్టర్ నాయకులు సంఘాల బాబు, వీనస్, యోబు,లు ఆయన పార్థివ దేహం పై పుష్పగుచ్చం ఉంచి నీవాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు,ఈ విషయం తెలుసుకున్న శ్రీ బూర సురేందర్ గౌడ్ మాజీ ఎరగటు గుట్ట చైర్మన్ తీవ్ర సంతాపం ప్రకటించారు.



## దశదినకర్మ కార్యం లో పాల్గొని సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

**హసన్ పర్తి,జనవరి-18(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన దూలం సరోజన దశదినకర్మ కార్యక్రమంలో బిఆర్ఎస్ హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్. బండి రజనీ కుమార్, టిఆర్ఎస్ నాయకులు బూరుగుపల్లి విజయ్ కుమార్, గడ్డం సుమన్, దొంతి సుధాకర్ రెడ్డి, అంబాల రమేష్, సోషల్ మీడియా టిఆర్ఎస్ పార్టీ నాయకుల దూలం పవన్ తదితరులు పాల్గొని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

